దరఖాస్తుల ఆహ్వానం

జైనథ్, జనవరి 13 : తెలంగాణ రాష్ట్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల విద్యార్థులు 2024-25 సంవత్సరానికి గాను ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మహ్మద్ జావిద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు నుంచి పదో తరగతి వరకు ప్రవేశానికి చేరే విద్యార్థుల ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 12వ తేదీ నుంచి ఫిబ్రవరి వరకు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని సూచించారు. ఆరో తరగతిలో 100 సీట్లు మిగిలిన 7,8,9వ తరగతుల విద్యార్థుల సీట్లను వేకెన్సి ఆధారంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బియ్యం పంపిణీ

బోథ్, జనవరి 13 : మండల కేంద్రానికి చెందిన అవునూరి శ్రీనివాస్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ 50 కిలోల బియ్యం అందజేసి ఉదారతను చాటుకున్నారు. దీంతో శ్రీనివాస్ కుటుంబీకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అందించాలి

ఎదులాపురం, జనవరి 13 : ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ రైల్వేలైన్ సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అందించాలని రైల్వేలైన్ సాధన సమితి చైర్మన్ నారాయణ యాదవ్ అన్నారు. శనివారం విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో విశ్రాంత ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి రైల్వే సాధనకు చేపట్టాల్సిన ఉద్యమం, సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుంచి ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ రైల్వేలైన్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ లైన్ వేయడానికి ఆలసత్వం వహిస్తుందన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీ కృషి చేయాలన్నారు. రానున్న బడ్జెట్ సమావేశంలో రైల్వేకు ప్రతిపాదనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సాధన సమితి సభ్యులు నరేందర్, దేవేందర్, శోభతాయి తుల్జపూరే, కిరణ్ పాల్గొన్నారు.

అయోధ్య నుంచి మండల వాసికి ఆహ్వానం

రాజేశ్

ఇచ్చోడ, జనవరి 13: అయోధ్యలో ఈ నెల 22వ తేదీన శ్రీరాములోరి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి నుంచి శనివారం మండల వాసికి ఆహ్వానం అందింది. బోరి గ్రామంలోని శ్రీ జైశ్రీరామ్ గోశాల నిర్వాహకుడు రాజేశ్‌కు రామ మందిరం నిర్మాణానికి జైశ్రీరామ్ గోశాల నుంచి అయోధ్య వరకు పాదయాత్ర చేశారు.

క్రీడలకు రావాలి

ఉట్నూర్, జనవరి 13: ఉట్నూర్ డివిజన్ కేంద్రంగా ఈ నెల 17 నుంచి నిర్వహించే ఇంటర్ సొసైటీ లీగ్ క్రీడలకు రావాలని జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్‌ను ఆయన నివాసంలో ఐటీడీఏ పీటీజీ ప్రత్యేకాధికారి భాస్కర్ ఆధ్వర్యంలో బృందం సభ్యులు ఆహ్వానపత్రం అందించారు. కార్యక్రమంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, ఏసీఎంవో జగన్, గోవింద్‌రావు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- క్రికెట్ పోటీలు ప్రారంభం

బోథ్, జనవరి 13: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శనివారం పొచ్చెర గ్రామానికి చెందిన మద్దెల అనిల్ కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బోథ్: క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ రాథోడ్ మోహన్ సింగ్ కూతురు శుక్రవారం వ్యక్తిగత కారణాల వల్ల హన్మకొండలో ఆత్మహత్య చేసుకుంది. శనివారం బోథ్ మండలం ఖండేపల్లి గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ధన్నూర్ గ్రామానికి చెందిన అసాల నర్సన్న, మల్కు ఇస్తరి, పసుల రాము, శాంతమ్మ ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నేరడిగొండ, జనవరి 13 : మండల కేంద్రానికి చెందిన ఎలేటి అశ్విన్ రెడ్డి నాయనమ్మ ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ వెంకటరమణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నాసక్‌సింగ్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, ఎంపీటీసీ పండరి, నాయకులు సద్దాం ఉన్నారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఉట్నూర్ : ముగ్గులు వేస్తున్న మహిళలు, చిన్నారులు

ఇంద్రవెల్లి, జనవరి 13 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ పోటే శోభాబాయి సూచించారు. సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా శనివారం అంధ్‌గూడ గ్రామంలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతులు, విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై విజేతలుగా నిలిచిన యువతీ, విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూలాబాయి, ఏఎన్ఎం విజయసుందరి, ఏకలవ్య ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉట్నూర్, జనవరి 13: మండల కేంద్రంలోని శ్రీ సార్వజనిక్ హనుమాన్ ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం మహిళలు, చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చూపిన సీనియర్ విభాగంలో ధనలక్ష్మికి మొదటి బహుమతి, శ్రీలతకు ద్వితీయ, నందినికి తృతీయ, సబ్ జూనియర్ విభాగంలో గుమ్ముల చైత్రకు మొదటి, శృతికి ద్వితీయ, పూజకు తృతీయ, జూనియర్ విభాగంలో సాత్విక్‌కు మొదటి, సెడ్మాకి శ్రీనిధికి ద్వితీయ, రమ్మకు తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జాదవ్ సుమన్‌బాయి, రాజగోపాల్, రామిని నాగన్న, ఏలేటి తిరుపతిరెడ్డి, రాజన్న, సంతోష్, గొల్లపల్లి శ్రీనివాస్, రామగిరి అంజన్న, రమేశ్, శికారి శ్రీనివాస్, బొడిగామ రాములు, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ పోటే శోభాబాయి

ఎస్పీని కలిసిన సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు

ఎదులాపురం, జనవరి 13 : ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గౌస్ అలంను శనివారం సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, ప్రధాన కార్యదర్శి మాధవ్, కోశాధికారి సూర్యకాంత్, సభ్యులు రేణికుంట రవీందర్, లోలపు శ్రీనివాస్, సతీశ్, ప్రపుల్‌వార్ఖే, బండారి దేవన్న, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న హిందూ ఉత్సవ సమితి సభ్యులు

రాములోరి అక్షింతలతో శోభాయాత్ర

ఇంద్రవెల్లి: అక్షింతలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

ఇంద్రవెల్లి, జనవరి13: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో భక్తులు అయోధ్య నుంచి వచ్చిన రాములోరి అక్షింతలతో భారీ శోభాయాత్ర నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు.

అక్షింతలు పంపిణీ

నార్నూర్, జనవరి 13 : మాన్కాపూర్, సోనాపూర్ గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో రాములోరి అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు భజనలు, కోలాటాలతో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ మాజీ చైర్మన్ నాగోరావ్,గ్రామపటేల్ మెస్రం రూప్‌దేవ్, ఉపసర్పంచ్ రాయిసిడాం రూప్‌దేవ్, గ్రామపెద్దలు కోట్నాక్ నానాజీ, మెస్రం మోతీరాంపటేల్, నాగోరావ్, పూజారి మెస్రం దేవ్‌రావ్, జాదవ్ ప్రకాశ్, కిషన్‌సింగ్‌నాయక్, పరమేశ్వర్, రవి, కిరణ్ పాల్గొన్నారు.

తాంసి, జనవరి 13: పొన్నారి గ్రామంలో ఇంటింటికీ అయోధ్య రామలోరి అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అండె అశోక్, ఎంపీటీసీ ముచ్చ రేఖ-రఘు, బీఆర్ఎస్ నాయకులు సిరిగిరి దేవేందర్, వెంకటరమణ, సుభాష్, లింగన్న, భోజన్న, రవి పాల్గొన్నారు.

నార్నూర్ : మాన్కాపూర్‌లో అక్షింతలు పంపిణీ చేస్తున్న గ్రామపెద్దలు

బాధిత కుటుంబాలకు పరామర్శ

జైనథ్, జనవరి 13: దీపాయిగూడ గ్రామానికి చెందిన అవసుల మోహన్‌రావ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం మాజీమంత్రి జోగు రామన్న పరామర్శించారు. ఆయన వెంట ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, ఎంపీపీ ఎం గోవర్ధన్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు మద్దుల ఊశన్న, దీపాయిగూడ సర్పంచ్ గంగన్న, గ్రామస్తులు ఉన్నారు.

జైనథ్, జనవరి 13: మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు సుగ్యం విఠల్ అల్లుడు కంది జైపాల్ గుండెపోటుతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జోగు రామన్న పరామర్శించారు. అనంతరం మండలానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భానుచందర్, రామాయి గ్రామానికి చెందిన యమునాబాయి, లోకారి గ్రామానికి చెందిన మడావి సోమ, చాంద్‌పల్లి సర్పంచ్ మోతేరా కుటుంబాలను పరామర్శించారు. మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీలు గండ్రత్ రమేశ్, మారిశెట్టి గోవర్ధన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, నాయకులు ఉన్నారు.

దీపాయిగూడలో పరామర్శిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

పాలస్తీనాపై ఇజ్రాయిల్ వైఖరిని ఖండించాలి

మాట్లాడుతున్న స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 13: పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధంలో వేల మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని వెంటనే యుద్ధాన్ని ఆపేలా అంతర్జాతీయంగా ఒత్తిడి తీసుకురావాలని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో ఎస్ఐవో ప్రతినిధులు షఫీ అనాజ్, ఇమాద్, ఇస్మాయిల్, రహీల్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచ్ నైతం బాదుబాయి

నార్నూర్, జనవరి 13 : యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ నైతం బాదుబాయి అన్నారు. గాదిగూడ మండలం దాబా(బీ) గ్రామ పంచాయతీ పరిధిలోని పావునూర్ గ్రామంలో వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దాదిరావ్, మండలాధ్యక్షుడు ఆత్రం జాలింషావ్, ప్రధాన కార్యదర్శి సంతోష్, సర్పంచ్ సీడాం ఆనంద్‌రావ్, ఉపసర్పంచ్ సోయం ఆనంద్‌రావ్, సోనేరావ్‌పటేల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

స్నేహితురాలి భర్తకు ఆర్థికసాయం

ఎదులాపురం, జనవరి 13 : ఇచ్చోడలోని జడ్పీఎస్ఎస్ 2004-05 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తమ తోటి స్నేహితురాలి ఉమా మహేశ్వరి భర్త సంజయ్‌కు శనివారం వారి నివాసంలో ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి దవాఖానలో చికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులందరూ స్పందించి రూ.29300 ఉమామహేశ్వరి, భర్తకు అందజేశారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. స్నేహితులు స్రవంతి, సృజన్, నాందేవ్, రాజేశ్వర్, సత్యజిత్ ఉన్నారు.

ఫిబ్రవరి 26న హీరాసుక్క జయంతి

ఇంద్రవెల్లి, జనవరి 13 : మండల కేంద్రంలో ఫిబ్రవరి 26న నిర్వహించే హీరాసుక్క జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఆర్కా ఖమ్ము, ప్రధాన్‌గూడ గ్రామపటేల్ గేడం జ్ఞానేశ్వర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాగ్నే ఫంక్షన్ హాల్‌లో ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్, ఆదివాసీ పర్దాన్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఫిబ్రవరి 26న నిర్వహించే తమ కులగురువు హీరాసుక్క జయంతి ఉత్సవాలతో పాటు పలు అంశాలపై చర్చించి తీర్మానం చేశారు. ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్ ప్రజలతో పాటు రాజకీయ నాయకులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, జాతి మేధావులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, డిప్యూటీ తహసీల్దార్ గేడం విశ్వనాథ్, ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సమాజ్ జిల్లా నాయకులు ఆత్రం అనసూయ, తానాజీ, కోట్నాక్ భగవంత్‌రావ్, మెస్రం నాగ్‌నాథ్, సోయం రాందాస్, మరపరాజు, భరత్, గజానంద్, మహదేవ్, తులసీరాం, శాంతరాజ్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

పూలాజీబాబా ధ్యాన కేంద్రం ప్రారంభం

మాట్లాడుతున్న కేశవ్ ఇంగ్లే, దాదా భగవంత్‌రావ్

బోథ్, జనవరి 13: పట్నాపూర్ గ్రామంలో నిర్మించిన పూలాజీబాబా ధ్యాన కేంద్రాన్ని శనివారం బాబా కుమారుడు కేశవ్ ఇంగ్లే, దాదా భగవంత్‌రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు బాబా చూపిన సన్మార్గంలో నడవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ధ్యానం వల్ల మానవుడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలరన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పంద్రం సుగుణ, మాట్ అధ్యక్షుడు లక్ష్మణ్, పొల్లన్న, పంద్రం శంకర్ పటేల్, తొడసం నీలకాంత్‌రావ్, సర్పంచ్ సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ జుగాదిరావ్, నాయకులు కొడప విజయ్, లింగు జ్ఞానోబా, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్ రక్తనిధి కేంద్రానికి చైర్స్ అందజేత

ఎదులాపురం, జనవరి 13 : జిల్లా కేంద్రంలోని రిమ్స్ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ కోరారు. శనివారం రిమ్స్ రక్తనిధి కేంద్రానికి ఆదిత్య ఖండేష్కర్ సొసైటీ, రాంగోపాల్ కాంతాదేవి చాప్‌అర్వల్ ఆధ్వర్యంలో ఆరు చైర్లు అందచేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్, డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, సొసైటీ అధ్యక్షుడు ఆదిత్య ఖండేష్కర్, రిమ్స్ బ్లడ్‌బ్యాంక్ అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

చైర్లు అందజేస్తున్న సొసైటీ సభ్యులు

వాలీబాల్ విజేత హిమాయత్‌నగర్

సారంగాపూర్, జనవరి 13: మండలంలోని బండరేవుతండాలో గల 31వ నానుమహారాజ్ పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు వాలీబాల్, క్రికెట్, జూనియర్ కబడ్డీ పోటీలను నిర్వహించారు. వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతిని సాధించిన హిమాయత్‌నగర్ జట్టుకు రూ.6001 , ద్వితీయ బహుమతిని కొత్తగూడెం జట్టుకు రూ. 5001, తృతీయ బహుమతి సాధించిన కొత్తగూడెం జట్టుకు రూ. 3001 నగదును అందజేశారు. అలాగే జూనియర్ కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన నాగాపూర్ జట్టుకు రూ.3001, ద్వితీయ బహుమతిని సాధించిన కుప్టి జట్టుకు రూ. 1751, తృతీయ బహుమతి సాధించిన దయాల్‌దన్నూర్ జట్టుకు రూ. 1251 నగదును నిర్వాహకులు అందజేశారు. ఆదివారం నానుమహారాజ్ జాతర ముగింపు సందర్భంగా స్లోసైకిల్, కుస్తీపోటీలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచ్ నైతం బాదుబాయి

నార్నూర్, జనవరి 13 : యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ నైతం బాదుబాయి అన్నారు. గాదిగూడ మండలం దాబా(బీ) గ్రామ పంచాయతీ పరిధిలోని పావునూర్ గ్రామంలో వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దాదిరావ్, మండలాధ్యక్షుడు ఆత్రం జాలింషావ్, ప్రధాన కార్యదర్శి సంతోష్, సర్పంచ్ సీడాం ఆనంద్‌రావ్, ఉపసర్పంచ్ సోయం ఆనంద్‌రావ్, సోనేరావ్‌పటేల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

స్నేహితురాలి భర్తకు ఆర్థికసాయం

ఎదులాపురం, జనవరి 13 : ఇచ్చోడలోని జడ్పీఎస్ఎస్ 2004-05 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తమ తోటి స్నేహితురాలి ఉమా మహేశ్వరి భర్త సంజయ్‌కు శనివారం వారి నివాసంలో ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి దవాఖానలో చికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులందరూ స్పందించి రూ.29300 ఉమామహేశ్వరి, భర్తకు అందజేశారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. స్నేహితులు స్రవంతి, సృజన్, నాందేవ్, రాజేశ్వర్, సత్యజిత్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్, జనవరి 13: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముడుగు సామ్యూల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు చేపట్టాలన్నారు. తాజాగా ఉపాధ్యాయులకు టెట్ సమస్య వచ్చిందని, 317 జీవో ద్వారా సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే స్పౌజ్ ద్వారా భార్యభర్తకు ఒకేవద్ద పని చేసే అవకాశం కల్పించాలని కోరారు. సమావేశంలో నాయకులు వీరయ్య, లక్ష్మణ్, గజానంద్, దేవ్‌రావ్, మారుతి, శ్రీనివాస్, కిశోర్, రాజేందర్ పాల్గొన్నారు.

శ్రీ అండనేశ్వర్ ఆలయంలో వైద్య శిబిరం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 13: పట్టణంలోని టీచర్స్ కాలనీలోని శ్రీ అండనేశ్వర్ ఆలయంలో జిల్లా అధికారుల ఆదేశానుసారంగా అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 84 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు బొమ్మెత సుభాష్, సురేశ్, ఎంఎల్‌హెచ్‌పీ కుమారి బత్తుల సౌజన్య, ఆరోగ్య సహాయకులు మమత, రాథోడ్ నారాయణ, ఆశ కార్యకర్తలు సురేఖ, జ్యోతి, నాసిక్, ఎంఎల్‌హెచ్‌పీ భావన, ప్రియా పాల్గొన్నారు.

జైపాల్‌కు ఘన నివాళి

నివాళులర్పిస్తున్న నాయకులు

జైనథ్, జనవరి 13 : సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి, మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకుడు సుగ్యం విఠల్ అల్లుడు జైపాల్ శుక్రవారం హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. శనివారం మండల కేంద్రంలో కంది జైపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాములు, కౌన్సిల్ సభ్యుడు రమేశ్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు పోచిరాం, సీపీఐ సీనియర్ నాయకుడు సత్వాజీ పాల్గొన్నారు.

చైనా మాంజాలు విక్రయిస్తే చర్యలు

దుకాణాల్లో తనిఖీ చేస్తున్న అటవీ శాఖాధికారులు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 13 : గాలిపటాల దుకాణ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా, నైలాన్ సింథటిక్ మాంజాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అటవీ శాఖాధికారులు హెచ్చరించారు. ఆదిలాబాద్‌లోని పతంగుల దుకాణాలను శనివారం రాత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైనా మాంజాలతో వన్యప్రాణులు, పక్షులు, పిట్టలకు ప్రాణహాని ఉంటుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పర్యావరణ పరిరక్షణ చట్టం కింద కేసు నమోదు చేస్తామన్నారు. తనిఖీల్లో డీఆర్‌వో షరీఫ్, ఎఫ్‌బీవో ప్రశాంత్, కైలాస్ ఉన్నారు.

కంది పంట దగ్ధం

ముథోల్, జనవరి 13 : మండలంలోని తరోడా తండా గ్రామానికి చెందిన ఆడె రాజేశ్ రైతు కంది పంటకు గుర్తు తెలియని దుండగులు నిప్పంటించినట్లు బాధితుడు రాజేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దాదాపు రెండెకరాల్లో కంది పంటను కోసిన తర్వాత ఒకచోట కుప్పగా వేసి ఉంచారు. గుర్తు తెలియని దుండగులు కుప్పకు నిప్పంటించారు. దీంతో పంట పూర్తిగా కాలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేకు వినతి

బోథ్, జనవరి 13 : తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రానికి చెందిన బుడగ జంగం సంఘం సభ్యులు సర్పంచ్ సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్‌ను శాలువాతో సన్మానించారు. ఇక్కడ బుడగ జంగం సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
OWN BUSINESS OFFER
★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-AII
SPOKEN ENGLISH
★ Speak English in 30 Days, M.S. Spoken English Classes - Easy way to Speak English, online/offline batches, Kaghaznagar. Cell: 9989693418.
NTK-317219
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677